RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 47 పేజీలు: 08 శుక్రవారం 01 ఆగస్టు 2025

## ఉప ఎన్నికలకు సిద్ధం



ప్రజా గొంతుక డెస్క్ సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి" అని కేటీఆర్ పేర్కొన్నారు

## ఫోన్ పే, గూగుల్ పే కొత్త రూల్స్

ప్రజా గొంతుక డెస్క్ యూజర్లు ఒక రోజులో 50 సార్లు మాత్రమే తమ బ్యాంక్ ఖాతా బ్యాలెన్స్‌ను తనిఖీ చేసుకోగలరు. ప్రతీ లావాదేవీ పూర్తయిన తర్వాత బ్యాలెన్స్ వివరాలు కనిపిస్తాయి. ఆటో పే లావాదేవీలు ఉదయం 10 గంటలలోపు లేదా రాత్రి 9:30 గంటల తర్వాత మాత్రమే జరుగుతాయి. అలాగే, యూజర్లు రోజుకు 25 సార్లు మాత్రమే తమ బ్యాంక్ ఖాతాలను చూడటానికి అనుమతించబడతారు. పెండింగ్‌లో ఉన్న లావాదేవీల స్టేటస్‌ను రోజుకు మూడు సార్లు మాత్రమే తనిఖీ చేసుకునే అవకాశం ఉంటుంది.

## హైదరాబాద్‌లో కొత్త మల్లీప్లెక్స్..

ప్రజా గొంతుక డెస్క్ యూకే సినీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉందని ప్రశంసించారు. "సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు" అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీమతి పృతికా ఉదయ్, శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.



## నేను వస్తున్నాను అంటే వణుకా

ప్రజా గొంతుక డెస్క్ నేను జిల్లాల పర్యటనకు వస్తున్నాను అంటే చంద్రబాబుకు అంతా ఉలుకు, వణుకు ఎందుకు" అని వైఎస్. జగన్ ప్రశ్నించారు. తనను చూడడానికి వస్తున్న అభిమానులను నిలువరించడానికి పోలీసులు ఆంక్షలు విధించడంపై జగన్ అభ్యంతరం చెప్పారు." ప్రభుత్వం కూడా అంతా అత్యుత్సాహం ఎందుకు చూపిస్తోంది" అని జగన్ నిలదీశారు. అక్రమ కేసులతో ఇబ్బందులు పడుతున్న మా పార్టీ నాయకులను కూడా పరామర్శించడానికి మీ అనుమతి కావాలా అని వైయస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసులకు భయపడవద్దు. ఈ కష్టాలు కొన్నాళ్లే. ధైర్యంగా ఉండండి" అని మాజీమంత్రి కాలానికి జగన్ ధైర్యం చెప్పారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.




## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు



ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని మండిపడింది. భక్తి, ఆరాధనలకు తిరుమల క్షేత్రం నిలయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించింది. తిరుమలలో అసభ్యకర వీడియోలు చిత్రీకరించే వారిని టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది.

## ఏపీలో ఫ్రీ బస్సు స్కీమ్..

### నమూనా టికెట్ వైరల్




ప్రజా గొంతుక డెస్క్ ఈ స్కీమ్ అమలుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, ఆర్థిక భారం, ఎదురయ్యే సవాళ్ల గురించి జూలై 21న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్రంలో మహిళలకు 'ఉచిత బస్సు ప్రయాణం' పథకంపై మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం స్కీమ్ను ఆగస్టు 15వ తేదీ నుంచి అంటే స్వాతంత్ర్య దినోత్సం నుంచే అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య

ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంటులో నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. పార్లమెంట్ ఆవరణలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు తాను రోజు పార్లమెంటుకు వచ్చే సైకిల్‌ను బాలకృష్ణకు చూపించారు. దీంతో బాలకృష్ణ కాసేపు సరదాగా ఆ సైకిల్ ఎక్కి ఫొటోలకు స్టిల్స్ ఇచ్చారు.




## ఆగస్టు 29నుంచి ప్రో కబడ్డీ లీగ్..

ప్రజా గొంతుక డెస్క్ కబడ్డీ అభిమానులకు గుడ్ న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. ఈసారి ఈ మెగా టోర్నమెంట్ నాలుగు ప్రధాన నగరాల్లో కబడ్డీ ప్రియులకు అసలైన మజాను అందించబోతోంది. ఆగస్టు 29న ప్రారంభమయ్యే ఈ లీగ్‌కు వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ముఖ్యంగా, దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పీకేఎల్ తిరిగి వైజాగ్‌కు రావడం విశేషం. 12వ సీజన్ ప్రారంభ వేడుకలు వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరగనున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 01 ఆగస్టు 2025




## రియల్ హీరో సోనుసూద్ పుట్టినరోజు పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు రోగులకు ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణీ

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:31 కరోనా సమయంలో దిక్కుతోచని పరిస్థితి లో ఉన్న ఎంతోమంది రోజువారి కూలిలని సొంత గూటికి తరలించి అదుకున్న. సేవా స్ఫూర్తి రియల్ హీరో సోనుసూద్ పుట్టినరోజు పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం మరియు రోగులకు ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణీ అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమీర్అలి మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం చేసే ప్రతి ఒకరు రియల్ హీరోలు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు కరోనా సమయంలో బతుకుతెరువు కోసం సొంత గ్రామాల నుండి వలస వచ్చిన కార్మికులకు అండగా నిలబడి తన సొంత ఖర్చులతో వలస కూలీలని సొంత గూటికి చేర్చిన. సోనుసూద్ సేవా స్ఫూర్తి దేశమంతా గర్వించిందివారు చేసే సేవా కార్యక్రమాలు నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం వారి బాటలో సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో జాని బాబ కృష్ణ మస్తాన్ రావులపాటీ శ్రీను గౌస్ బాబ బలరామ్ పాల్గొన్నారు



## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటినిర్మాణం చేపట్టాలి

:మున్సిపల్ కమిషనర్ మనోహర్ ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద లావణ్య ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ సామాల్ల లత ,చింతకుంట సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ బొమ్మ కంటి నవీన్ కడకుంట్ల నరేష్ బాపురపు నరసయ్య మహమ్మద్ సాబీర్ పొన్నం శ్రీకాంత్ గౌడ్ బొద్దుల శివ కుమార్ కాటిపెల్లిరామ్ రెడ్డి గుమ్మడి సంతోష్ గోపాల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొదటి విడత లక్ష రూపాయలు అందుకున్న గ్రామస్తురాలు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 31 జులై 2025. చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట – అమృతండా గ్రామపంచాయతీ కి చెందిన లావూడ్య ఈరమ్మ, తన బ్యాంకు ఖాతాలో , ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడత లక్ష రూపాయలు జమ కావడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు .పేద ప్రజలకు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ,సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి, మొగిలి వెంకట్ రెడ్డికి , తండా అధ్యక్షుడు నరసింహ కు , మాజీ ఉపసర్పంచ్ వెంకన్నకు. కార్యదర్శి శ్యామ్ కు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.




## గాగిల్లాపుర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) జులై:31:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపుర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మేక మల్లేషం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుదవారం రోజు లబ్ధిదారులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతు, నిరుపేదల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, పేదల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు, ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం, ఇక్కడ ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుంది, ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు వారి కలలను సహకారం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఆశ్రమమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు, అదేవిధంగా పార్టీ నాయకులు మరియు లబ్దిధారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజియా, గ్రామ శాఖ అధ్యక్షులు బండి బాలయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకుడు కొడిదల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకోజు శ్రీశైలం, ఏలూరు భాస్కర్, మరియు ఏలూరి మహేష్,రామకృష్ణ,అన్వర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 31 జులై 2025. 1) చెన్నారావుపేట మండలంలోని పదహారు చింతల తండ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ గారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. 2) బీ ఆర్ ఎస్ పార్టీ బాధిత కుటుంబాలన్ని మండల నాయకులతో కలిసి పరామర్శించారు. ధర్మ తండా కి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య బాలు తల్లి గారైనా భూక్య వాలి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు,వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారులి. 3). పాపయ్యపేట లో గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్




గారి పెద్ద అన్న భూక్య ఈర్య నాయక్ గారి చిత్ర పటానికి నివాళ్లులు అర్పించి,ఆర్థిక సాయం అందచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్,మాజీ ఎంపీపీ జక్కా అశోక్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, బోడ సోమ్లు నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజ్ మనోజ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, గుర్రం రవి, ధర్మ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ బద్రు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ. మురళి నాయక్, మండల నాయకులు.మాజీ వార్డ్ మెంబర్లు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు. నాయకులు,కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి,ఎస్ఐరాజశేఖర్‌సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు ఈనెల 28 జూలై సోమవారం రోజున జిల్లాలోని లక్షటిపేట్ పట్టణంలోని మహాత్మ గాంధీ



జ్యోతిబాపూలే పాఠశాల మైదాన ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నుండి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా.. హోరాహోరీగా సాగిన, ఈ పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు. అండర్ -16 జావేలిన్ త్రో పోటీలో దురిశెట్టి నిశాంత్ అదేవిధంగా ..అండర్ -14 లో కిడ్స్ జావేలిన్ త్రో లో, మరియు హెప్టత్లెన్ పోటీలో .షహబాజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించి, మందమర్రి పట్టణానికి అదేవిధంగా తమ పాఠశాలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భం గా.. ఈ ఇరువురి విద్యార్థులను మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ,ఎస్సై రాజశేఖర్లు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటలలో ఎప్పుడూ. . ముందుండాలని ,ఆటలతో గొప్ప - గొప్ప ఉద్యోగాలు సాధించవచ్చని,ఆటలతో సంఘంలో విలువలు పెరుగుతాయని, ఆగస్టు మాసంలో హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి, పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి కి కూడా ఎంపిక అవ్వాలని కోరారు,అదేవిధంగా ,మందమర్రి పట్టణానికి గొప్ప పేరు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ..కోచ్ “రాం వేణును అభినందించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు ,ప్రధానోపాధ్యాయులు గుణవతి ,సీనియర్ ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానందం కృష్ణ మోహన్, వెంకటస్వామి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు

## క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు విద్యానగర్ సిసి రోడ్ భూమి పూజ చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ గురువారం 17వ వార్డు విద్య నగర్ 4. 75 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో 92 మీటర్ల సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ సభ్యులు పిన్నింటి 17వ వార్డు అభివృద్ధి కోసం 25 లక్షల నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు భూమి పూజ



చేశామని, కారణంగా పనులు ఆలస్యం అవుతున్నయని, ,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్ల తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేయడం జరిగిందని, మిగతా పనులు కూడా తొందర్లోనే ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వ వార్డు కాంగ్రెస్ నాయకులు మొకనాపల్లి రామకృష్ణ, బొనగిరి రవీందర్, జోగుల వెంకటేష్,జెంగి కిష్టయ్య, గుడెపు రాజయ్య, బైరీ రాజయ్య.భూక్యా సాగర్.కర్ణకార్,పుల్లూరి కళ్యాణ్,పలిగిరి కనకరాజు,బత్తుల వేణు,మల్లేష్,గోపు రాజం,బొద్దుల ప్రేమ్ సాగర్,కట్ల రమేష్,సరేష్ మరియు మహిళా నాయకురాళ్లు దాసరి విజయ, పుష్ప,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## “కెజిబివి”లో నర్సింగ్ పోస్టుకు దరఖాస్తు.

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) జులై:31: సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం జూనియర్ కళాశాలలో నర్సింగ్ పోస్టు ఖాళీగా ఉంది. బీఎస్సీ నర్సింగ్ విద్యార్హత కలిగిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి అవకాశానికి గడువు ఆగస్ట్ 2లోపు మద్దూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అప్లికేషన్స్ ఇవ్వగలరని, గురువారం రోజు



కెజిబివి కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న, ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కోర్టు తీర్పును స్వాగతిస్తాం.

బి ఆర్ ఎస్ నాయకులు అజ్మత్ అలీ ప్రజా గొంతుక//హత్నూర జులై31//పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల పై కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని బి ఆర్ ఎస్ నాయకులు అజ్మథలి అన్నారు..గురువారం ఆయన దౌల్తాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనార్హత పిటిషన్ల పై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని కోర్టు తీర్పు ఇవ్వడాన్ని బి ఆర్ ఎస్




పార్టీ స్వాగతిస్తుందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్ప ను గౌరవించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ త్వరలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఒక పార్టీ తరపున గెలిచి మరొక పార్టీలోకి పిరాయించిన వారిపై ఇచ్చిన అనర్హత పిటిషన్లు ఏళ్ల తరబడి నాంచకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని, సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఆయన తెలిపారు.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆయన అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జన్నారం అడ్డాగా అంతర్జాతీయ సైబర్ మోసాలు కేంద్ర నిఘా వ్యవస్థ హెచ్చరికలతోఅలర్ట్అయినమంచిర్యాలజిల్లా పోలీసులు

## నలుగురు అరెస్ట్ 350 సిమ్ కార్డు ఐఎంఈఐ నెంబర్లను మార్చి న్యూ టెక్నాలజీ పరికరాలు స్వాధీనం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామం కేంద్రంగా పెద్ద ఎత్తున సైబర్ కుట్రలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు మంచిర్యాల పోలీసులు. కేంద్ర నిఘా వ్యవస్థ హెచ్చరికలతో అలర్ట్ అయిన జిల్లా పోలీసులు.. కార్డన్ సర్చ్ చేపట్టి.. నలుగురు సభ్యుల ముఠాను పట్టుకున్నారు. మారుమూల గ్రామంలో ఇంటర్నేషనల్ రేంజ్ లో సైబర్ సెటప్ చేసుకుని మోసాలకు పాల్పడుతున్న తీరును చూసి పోలీసులు షాక్ కు గురయ్యారు. నిందితుల వద్ద నుండి 350 సిమ్ లు.. టాస్క్ బాక్స్ లు, సిమ్ ఐఎంఈఐ నెంబర్ లను మార్చే న్యూ టెక్నాలజీ పరికరాలను , ల్యాప్ ట్యాప్ లను సీజ్ చేశారు పోలీసులు. ముగ్గురును అరెస్ట్ చేసిన పోలీసులు కీలక నిందితుడి కోసంగాలింపు చర్యలు చేపట్టారు.మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన యాండ్రాపు కామేష్, జగిత్యాల జిల్లాకు చెందిన బాపయ్య యాదవ్, మధుకర్ యాదవ్, మంచిర్యాల జిల్లాకు చెందిన గోట్ల రాజేష్ యాదవ్ నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నిందితులు గతంలో కాంబోడియాలో పనిచేసి, అక్కడి నుంచి భారతదేశంలోకి సైబర్ మోసాలకు అవసరమైన పరికరాలు, ఫేక్ సిమ్‌లు, ల్యాప్‌టాప్‌లు దిగుమతి చేసుకుని, ప్రత్యేకంగా ఓ మారుమూల గ్రామంలో అద్దె ఇంట్లో ఫ్రాడ్ సెటప్ ఏర్పాటు చేసుకున్నారు. నిందితుల వద్ద నుండి 262 ఆధారాలు లేని సిమ్ కార్డులతో పాటు 72 జియో, 79 ఎయిర్‌టెల్, 111 వోడాఫోన్ సిమ్‌లు, ఫైబర్ నెట్, డీలింక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.ఈ నిందితుల్లో జగిత్యాల జిల్లా లక్ష్మీ పూర్(వీ) గ్రామానికి చెందిన భావు బాపయ్య 2024 జూలైలో కాంబోడియా దేశానికి వెళ్లి రెస్టారెంట్లో పనికి కుదిరిన సమయంలో%ా% కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన పాలవల్సుల సాయికృష్ణ ఉరఫ్ జాక్ ఉరఫ్ రాజు అనే కీలక నిందితుడు పరిచయం అయ్యాడు. ఈ ఏడాది ఏప్రిల్ లో బాపయ్య ఇండియాకు తిరిగి వచ్చాడు. ఓ రోజు వాట్సాప్ లో బాపయ్యను సాయి కృష్ణ సంప్రదించి.. జన్నారం అటవి ప్రాంతంలో తనకు ఒక అద్దె ఇల్లు కావాలని కోరాడు. దీనికి బాపయ్య తన చెల్లెలి భర్త, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన గొట్ల రాజేశ్ తో కలిసి కలమడుగు గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ఏడాది మేలో సాయికృష్ణ వాట్సాప్ లో బాపయ్యను సంప్రదించి.. ఓ వ్యక్తి ద్వారా కీలక సామాగ్రి పం పిస్తున్నానని, దానిని జగిత్యాల బస్టాండ్ కు వెళ్లి తీసుకుని అద్దె గదిలో ఉంచాలని సూచించాడు. ఆ సమయంలో బాపయ్య అందుబాటులో లేకపోవడంతో అతడి తమ్ముడు మధుకర్ సామాగ్రిని తీసుకెళ్లి కలమడుగులోని అద్దె గదిలో ఉంచారు. అనంతరం నెట్ కనెక్షన్, ఇన్వర్టర్, ల్యాప్టాప్ సమకూర్చుకున్నారు.ఆంధ్రప్రదేశ్ మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన యాండ్రాపు కామేశ్ అనే వ్యక్తిని నెలకు రూ.70వేల జీతం, వాటా ఇస్తానని చెప్పి సాయి కృష్ణా ఉద్యోగానికి కుదుర్చుకున్నాడు. కామేశ్ అప్పటికే ఢిల్లీలోని ఐవీల్స్ కంపెనీలో డీజిల్ సేల్స్ అకౌంట్ కీ మేనేజర్‌గా పనిచేసిన అనుభవం ఉండటం.. తాజాగా ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లో లక్షలు పోగొట్టుకోవడంతో ఈ పనికి ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో బాపయ్య, మధుకర్, గొట్ల రాజేశ్, కామేశ్ కలిసి జన్నారం కలమడుగు అద్దె గదిలో డీలింక్ రూటర్లు, ల్యాప్టాప్, సిమ్ ప్యానల్ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించారు. సాయికృష్ణ టెలిగ్రాం యాప్ ద్వారా చెప్పినట్లు ఈ నలుగురు ప్యానెల్లో సిమ్ము అమర్చడం, కొంత సమయం తర్వాత ఆ సిమ్ లను తీయడం, కొత్త సిమ్ లు పెట్టడం చేస్తూ ఏకంగా ఐఎంఈఐ నెంబర్ లను గుర్తించని రేంజ్ లో సిమ్ లను తయారు చేశారు. ఈ సిమ్ లతో కాల్స్ చేస్తే ఎక్కడా పట్టుబడకుండా పెద్ద ఎత్తున కుట్రకు పాల్పడ్డారు. ఒకే నెంబర్ తో కాల్స్ దేశ విదేశాల నుండి వెలుతున్నట్టు గుర్తించిన ఢిల్లీ టెలికమ్యూనికేషన్ టీం అలర్ట్ అయ్యారు. లోతుగా దర్యాప్తు చేపట్టిన జాతీయ నిఘా విభాగం.. ఈ భారీ సైబర్ కుట్ర మంచిర్యాల జిల్లా జన్నారం సెంటర్ గా సాగుతున్నట్టు గుర్తించి తెలంగాణ సైబర్ విభాగాన్ని అలర్ట్ చేసింది. రాష్ట్ర సైబర్ విభాగం ఇచ్చిన సమాచారం తో రంగంలోకి దిగిన మంచిర్యాల జిల్లా పోలీసులు ముగ్గురు నిందితులను వల పన్ని పట్టుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ కాల్స్ డీ లింక్స్ కార్యకలపాలు ఒక మారు మూల గ్రామం నుండి సాగుతుండటంతో ఈ భారీ సైబర్ కార్యకలపాల వెనుక కింగ్ పిన్ ఎవరన్నది తేల్చే పని లో పడ్డారు మంచిర్యాల పోలీసులు.





# ఆరేళ్ల నిరీక్షణకు తెర!

కన్నీటితో ఎక్స్‌గ్రేషియా అందుకున్న తల్లివిద్యుత్ షాక్‌తో కుమారుడి మృతి %–% యాభై వేల పరిహారం న్యాయం సాధనలో ఎమ్మెల్యే శంకర్, మంకాల శ్రీశైలం కీలక పాత్ర

షాద్‌నగర్, జూలై 31 ప్రజా గొంతుక ప్రతినిధి):ఆరు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ%ా% ఎట్టకేలకు ముగిసింది.కుమారుడిని విద్యుత్ షాక్‌తో కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మగ్గిన పాతిమా బేగం కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం చేరింది. రూ.50,000 ఎక్స్‌గ్రేషియా చెక్కును నేడు అందజేయగా, ఆ తల్లి కన్నీటితో ఊరట పొందింది.వివరాల్లోకి వెళితే.చేగూరు గ్రామానికి చెందిన అజ్మత్ (2019 మే 24)న విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆ రోజు నుంచి ఈరోజు దాకా పరిహారం కోసం కుటుంబం అధికారుల వద్ద తిరుగుతూ వచ్చింది. ప్రతి అడుగులోనూ నిరీక్షణ, బాధ%ా% కానీ న్యాయం మాత్రం ఆలస్యంగా లభించింది.ఈ పరిహారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో సాధ్యమైంది. ఆయన పర్యవేక్షణలో విద్యుత్ శాఖ జోనల్, సర్కిల్ అధికారులు, డీఈ శ్యాంసుందర్ రెడ్డి, ఏడీ రవీందర్ సహకరించారు. ముఖ్యంగా మంకాల శ్రీశైలం ఈ ప్రక్రియను వేగవంతం చేసి చెక్కును బాధితురాలికి అందజేయడంలో కీలక పాత్ర పోషించారు.చెక్కు అందుకున్న పాతిమా బేగం భావోద్వేగంతో మాట్లాడుతూ..నా కొడుకు తిరిగి రాడు%ా% కానీ ఈ సహాయం మా కుటుంబానికి కొంత భరోసా. ఈ కృతజ్ఞత జీవితాంతం మర్చిపోను," అని కన్నీరు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు జంగ నర్సిమ, హరినాథ్ రెడ్డి, చెన్నయ్య, బాలరాజ్, మంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయడంతో బాధిత కుటుంబానికి చివరికి న్యాయం జరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.





# పల్లా సహకారంతో మంజూరైనఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) జులై:31:జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం రోజు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం, సలాకపూర్, మరియు రేబర్తి గ్రామాలలో, మద్దూరు దూల్మిట్ట మండలాల తాజా మాజీ ఎంపిపి బద్దిపడగ కృష్ణారెడ్డి, లబ్ధిదారులతో భూమి పూజ చేశారు. ఈ సంధ్బంగా లబ్ధిదారులు మాట్లాడుతు, పార్టీలకు అతీతంగా మాకు ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగరవేయడమే వారి ఏకైక లక్ష్యమన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మరియు మద్దూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వంగ బాల్ రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్, బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండలం యూత్ ప్రెసిడెంట్ గూడ రవీందర్ రెడ్డి, మండల నాయకులు బియ్య రమేష్, బోడపట్ల రాజు, గవ్వల గణేష్, స్థానిక సీనియర్ నాయకులు గూడ రాజిరెడ్డి, తాళ్లపల్లి కిష్టయ్య, వార్డు సభ్యులు గడిపే అనిల్,అక్రమ్,బాల్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు సంతోష, నాయకులు మహేష్,ప్రసాద్,బాబు,రమేష్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎన్నారై శ్రీకారం

# చదరంగం బోర్డు పంపిణీ

గండీడ్ జులై 31 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం.ఈ చెస్ ఆటను ఇంట్లో ఉండి అమ్మ నాన్న అన్న అక్క తమ్ముడు చెల్లి, ఇంట్లో కూర్చొని ఆడే ఆట ఏకైక ఆట చెస్ ఈ గేమ్ ను ప్రతి ఒక్కరూ ఒక ఆటను కాకుండా ఒక స్ఫూర్తివంతమైనది నిదర్శనంగా ఆదర్శంగా తీసుకుంటే ప్రతి ఒక్కరూ గెలవడానికి ప్రయత్నించే దిశగా పాల్గొంటారని ఆశిస్తూ ఈ చెస్ ఆటను ఒక ఉద్యమం లాగా ముందుకు తీసుకెళ్లాలని పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ముఖ్య ఉద్దేశంఉమ్మడి పాలమూరు జిల్లా 80 మండలాలు పదివేల చదరంగ బోర్డును పంపిణీ చేస్తారు పాలమూరు ఎన్నారై ఫోరం కన్వీనర్ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు, చదరంగం బోర్డులను గాండీడ్ మండలం లింగాయపల్లి గ్రామం లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి, శ్రీనివాసులు. లింగాయపల్లి మాజీ సర్పంచ్ వెంకయ్య, దేవేందర్, కృష్ణయ్య, నర్సింలు, భీమయ్య, కృష్ణ, మోహన్, ఆంజనేయులు, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి.సంధ్య, వీణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





# గ్యారెంటీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంబెల్లంపల్లిమాజీఎమ్మెల్యేదుర్గంచిన్నయ్య

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మమిడాల రవీందర్ బెల్లంపల్లి పట్టణం గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించినారు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అనేక పథకాలను రేవంత్ ప్రభుత్వం నీరుగార్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైన వ్యతిరేఖత మొదలయ్యిందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ పార్టీ అభ్యర్థులకే మద్దతు ఇస్తారని, టిఆర్ఎస్ పార్టీ సైనికులందరూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని, ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ రానున్న కాలంలో పార్టీ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మికత వికసించేది ఆలయాల అభివృద్ధితోనే!

కుందారం తండా వీరాంజనేయస్వామి ఆలయానికి రూ.2.50 లక్షల విరాళం"దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా" %–% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి షాద్‌నగర్, జూలై 31(ప్రజా గొంతుక ప్రతినిధి):"దేవాలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుంది" అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.వెల్దండ మండలంలోని కుందారం తండా వీరాంజనేయస్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. స్వామివారి దర్శనం చేసి తీర్థప్రసాదం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ ఆధ్యాత్మికత నిలవాలంటే ఆలయాలు అభివృద్ధి చెందాలి. ఎక్కడైనా ఆలయ నిర్మాణం, అభివృద్ధి కోసం పిలిస్తే ఎల్లప్పుడూ సహాయం అందిస్తా" అని పేర్కొన్నారు.మొత్తం రూ.2,50,000 విరాళంలో భాగంగా, గత పర్యటనలో మొదటి విడతగా రూ.1,00,000 చెక్కు అందించగా, ఈ రోజు రెండో విడత రూ.1,50,000 చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.వీరాంజనేయస్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలి" అని ఆకాంక్షించారు.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము సహాయం కోరగానే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే రూ.2.50 లక్షలతో మా ఆలయ నిర్మాణానికి తోడ్పాటునిచ్చారు. తండా ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు," అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీటీసీ గన్య నాయక్, మాజీ సర్పంచ్లు సవేందర్, లోక్య నాయక్, కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య, లోకేష్, సొమ్లా, శంకర్, నవీన్, సురేష్, ప్రవీణ్, మహేష్ నాయక్ తదితరులు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 01 ఆగస్టు 2025

# మంచిర్యాలలో స్వాతంత్ర్య విప్లవ వీరుడు ఉద్ధామ్ సింగ్ 85వ వర్ధంతి

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**




మంచిర్యాల గురువారం సత్య ప్రచారక్ సమాజ్ ఆధ్వర్యంలో షహీద్ ఉద్ధం సింగ్ 85వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సత్య ప్రచారక్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ మాట్లాడుతూ.1919 ఏప్రిల్ 13 ు అమృతసర్ నగరంలోని జలియన్ వాలా బాగ్ లో జరిగిన మారణహోమం భారత చరిత్రలో మరపురాని మచ్చగా మిగిలింది.రౌలట్ చట్టం కు వ్యతిరేకంగా శాంతియుతంగా సమావేశమైన నిరాయుధులైన ప్రజలపై జనరల్ డయ్యర్ ఆధ్వర్యంలో విచక్షణారహితంగా కాల్పులు జరగడంతో వెయ్యి మందికి మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నరహత్యలు లక్షల మందిలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి.ఆ దురంత సమయంలో అక్కడికి మంచినీరు సరఫరా చేయడానికి వచ్చిన 19 ఏళ్ల అనాథ యువకుడు %-% శవాల గుట్టలు చూసి, చలించి, ప్రతిజ్ఞ చేస్తాడు:"అతడే ఉద్ధామ్ సింగ్.ప్రతిజ్ఞ నుండి ప్రతీకారం వరకుఉద్ధామ్ సింగ్ తుపాకీ కాల్చడం నేర్చుకున్నాడు. భగత్ సింగ్ తో కలిసి విప్లవ కార్యకలాపాల్లో పాల్గొన్నాడు.జనరల్ ఓ డయ్యర్ ను వెంబడించడానికి, చివరికి అతన్ని హతమార్చడానికి ఇంగ్లండ్ కు చేరాడు. అక్కడ అకౌంటెంటుగా, బట్టల కట్టుదుస్తులు మారుస్తూ, వేషాలు మార్చుకుంటూ జనరల్ ఓ డయ్యర్ ను గమనించసాగాడు.1940, జూలై 31 %-% ఓ కాన్ఫరెన్స్ వేదికపై పుస్తకంలో పిస్టల్ దాచుకొని భయంకరమైన తుది అడుగు వేసాడుజనరల్ డయ్యర్ పై గుళ్ల వర్షం కురిపించి, అతని చావు వార్త జలియన్ వాలా బాగ్ కు పంపించాడు.ఆయనను అదే ఏడాది జూలై 31, 1940 న ఉరి తీయడం జరిగింది.ఆయన అసలుపేరు: షంషేర్ సింగ్ ఉద్ధామ్ సింగ పంజాబ్ లో జన్మించిన ఒక్కసారి గర్వంగా పేరు పలకండి ఉద్ధామ్ సింగ్ అమర వీరుడు అమర్ రహే ఈ కార్యక్రమంలో సత్య ప్రచారక్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి లక్ష్మణ్ జిల్లా కమిటీ సభ్యులు పొన్నగంటి యాసేపు . మడుగుల శ్రీనివాస్. మామిడి శెట్టి స్వామి. గ రిగే విజయ్. రామగిరి సత్యం లు పాల్గొన్నారు..

# సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ పై ముఖ్యమంత్రి నిర్ణయం హర్షించదగింది




కుత్బుల్లాపూర్ జులై 31 ( ప్రజా గొంతుక )సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు రాష్ట్రంలో హైదరాబాదులో విచ్చలవిడిగా నాణ్యతలేని కవర్లు వాడడం వల్ల అట్టి కవర్లు ఇస్తరాకులు మోరీల్లో డ్రైనేజీల్లో నుండి హైదరాబాద్ వర్షం వచ్చినప్పుడు మునిగిపోతుందని, గోమాత, జలమత, భూతను, కాపాడినవారము కావున దీనిపై నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలపరుస్తూ ఇది తయారీదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా చట్టం తీసుకురావాలని దీనితో పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వివిధ రోగాలకు గురి అవుతున్నారని ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు చెప్పడం కూడా మనం పేపర్లో చదివే ఉన్నామని ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో మందిరాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోలా రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు సూచించారు. దీనివలన గ్రామ రైతు లకు ఉపాది, మోదుగ, అరటి మొక్కలు, పెంచుతారు, దాని వలన పశువుల కు దాన, పంటకు యేరువు, లభించును అని అన్నారు.




# ఊరికి పగలు...పొట్టకి ఆకలి..!

శంషాబాద్ లేబర్ అడ్డా కూలీల వేదన చెలరేగింది ఐదు రూపాయల భోజనం కూడా అందని పరిస్థితి "వోట్ల కోసం మాయమాటలు%ొ% పాలనలో నిర్లక్ష్యమే!" %-% కార్మికుల ఆవేదన ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై ధర్నాకు సిపిఐ సన్నాహాలు శంషాబాద్, జూలై 31 (ప్రజా గొంతుక):రోజంతా కష్టపడి పనిచేసి పొట్ట నింపుకోవడమే పెద్ద సవాలుగా మారింది.శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద రోజువారీ కూలీలు ఆకలితో అలమటిస్తున్నారు.ఐదు రూపాయల భోజనం కోసం పలుమార్లు ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా స్పందన లేకపోవడంపై కార్మికులు మండిపడుతున్నారు."వోట్ల కోసం మాయమాటలు చెప్పిన నేతలు, ఇప్పుడు మమ్మల్ని మర్చిపోయారు.బతికేందుకు భోజనం గ్యారంటీ లేకుంటే మనల్ని మనుషులుగా పరిగణించడంలేదన్నమాట!"అని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలు ఇచ్చినా ఒక్క స్పందన రాలేదని వారు ఆరోపించారు.ఈ పరిస్థితిపై సిపిఐ నేతలు ముందుకు వచ్చి కార్మికులతో సమావేశమై ఉద్యమానికి రంగం సిద్ధం చేశారు.మండల కార్యదర్శి నర్రా గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గిలక రాజు, నరేష్ తదితరులు పాల్గొని,త్వరలో ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై పెద్దఎత్తున ధర్నా చేపడతామని ప్రకటించారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఎదుటే నిరసన చేయాలి%ొ% మాటలతో కాదు, పోరాటంతోనే విజయం సాధించాలి!" అంటూ కార్మికులలో ఉద్యమ ఉవ్వెత్తు రేపారు.తదుపరి కార్యాచరణ ప్రణాళిక త్వరలో వెల్లడించనున్నట్లు సిపిఐ నేతలు తెలిపారు.

# మంచిర్యాల జిల్లాలో విద్యాసంస్థల అరాచకాలు ఇకనైనా కళ్లెం వేయాలి! విద్యాశాఖ అధికారులు

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**

మంచిర్యాల పట్టణంలో మంగళవారం రాత్రి కాలేజీ భవనం పై నుండి పడి దుర్మరణం పాలైన సహస్ర ప్రాణాలతో విద్యాధికారులు మేలుకొంటారా లేదా చూడాలి రెండు దశాబ్దాల అరాచకాలు కళాశాలలోని విద్యార్థిని బలి విద్యార్థుల వేధింపులుతల్లిదండ్రుల ఆవేదన గురువుల గోస ముక్కు పిండి ఫీజు వసూలు ముందు ఒక మాట, తర్వాత ఒక మాట సర్టిఫికెట్స్ అడ్డుపెట్టుకొని వేధింపులు చేసిన పాపాలకు మూల్యం ఇకనైనా మేల్కొనాలి విద్యాసంస్థల యజమానులు విద్యాసంస్థల అరాచకాలకు, అన్యాయాలకు, మోసాలకు నిలయంగా మారాయి. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసేవలు అందిస్తున్న ఈ సంస్థలు, చివరికి తమ కళాశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని ప్రాణాలను బలిగొన్నాయి విద్యార్థి నాయకులు నిత్యం పోరాడుతూనే ఉంటారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ బెదిరించడం, తమ ఆర్థిక, అంగబలంతో కేసులు పెడతామని హెచ్చరించడం అహంకారపూరిత వైఖరి, తల్లిదండ్రులతో వ్యవహరించే తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఫీజుల విషయంలో తల్లిదండ్రులను హింసించి వసూలు చేయడమే కాకుండా, సమస్యలు చెప్పుకోవడానికి కనీస సమయం కూడా ఇవ్వరు ఫీజుల దోపిడీ, సర్టిఫికెట్ల వేధింపులు: ఈ సంస్థల్లో చదివిన చాలా మంది విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యను మధ్యలోనే ఆపేశారు. ఇటీవల శ్రీరాంపూర్ కు చెందిన ఒక విద్యార్థినికి టిటిసి సీటు రావడంతో, తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ ఇవ్వమని అడిగితే, శైలజ వారిని బెదిరించి పంపించింది. కేవలం 18,000 కట్టాల్సిన కళాశాల ఫీజులకు బదులుగా, 42,000 కట్టాలని డిమాండ్ చేసి, లేదంటే సర్టిఫికెట్స్ ఇవ్వనని తేల్చి చెప్పింది. దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు విలేకరులను ఆశ్రయించగా, వారిని కూడా కేసులు పెడతామని బెదిరించడం అక్రమాల నిలయం:అప్పుడే ఆరా తీసిన విలేకరులకు, విద్యాసంస్థ నడుపుతున్న వసతి గృహాలకు అనుమతులు లేవని, అమ్మాయిలకు రక్షణ లేదని, సీసీ కెమెరాలు అమర్చలేదని వెల్లడైంది. ఈ విషయాలపై పత్రికల్లో కథనాలు ప్రచురించినా, ఎమ్మెల్యే ద్వారా కళాశాల అవినీతి, అక్రమాలను తెలియజేసినా విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదు.ప్రాణం తీసిన నిర్లక్ష్యం:ఈ నిర్లక్ష్యం కారణంగానే, కళాశాల భవనం పై నుండి కిందపడి సహస్ర అనే విద్యార్థిని మరణించడం జరిగింది. విద్యార్థి సంఘాలు ఎన్ని ఫిర్యాదులు చేసినా, విలేకరులు ఎన్ని వార్తలు ప్రచురించినా, అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లే ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది.డిమాండ్లు, అభ్యర్థనలు:ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కనీసం ఇప్పటినుండి అయినా విలేకరులు ప్రచురించే కథనాలను చదివి, స్పందించాలని కోరుతున్నారు. విలేకరులు రాసే విషయాల్లో వాస్తవాలు ఉంటాయని, అప్పుడే స్పందించి ఉంటే ఒక ప్రాణం దక్కేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు ఇకనైనా విద్య అధికారులు కొరడా చూపెట్టాలి



# జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన నాయకులు

కుత్బుల్లాపూర్ జులై 31 ( ప్రజా గొంతుక )తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు నేడు జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి %ఎ%మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ల ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

# బీసీపొలిటికల్ జేఏసీ సమావేశానికి హాజరైనచౌటుప్పల్‌బీసీ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం రోజున హైదరాబాద్ ఘట్కేసర్ జే కె ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధా గాని హరి శంకర్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార సాధనకు కార్యాచరణ ప్రణాళిక సమావేశానికి చౌటుప్పల్ నుండి హాజరై మద్దతు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోనీ వివిధ బీసీ సంఘాల నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, బీసీ సమాజ్ నాయకులు సూర్యారావు, బీసీ పొలిటికల్ జేఏసీ సమన్వయ కర్తలు నరసయ్య గౌడ్, నాగరాజు గౌడ్, చౌటుప్పల్ బీసీ నాయకులు గట్టు లింగస్వామి ముదిరాజ్, బొల్లమోని నర్సింహ ముదిరాజ్, శ్రీకాంత్, కృష్ణ ముదిరాజ్, సంపత్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, చెరుకు శ్రీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

# నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు... ఎస్ఐ దీకొండ రమేష్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం: ఓదెల మండలంలోని ప్రవేట్ పాఠశాలల బస్ లను పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ గురువారం తనిఖీ నిర్వహించి డ్రైవర్లకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ,, పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దు అని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## బాలికల ఆత్మ రక్షణ కోసం

## కుంగ్ ఫూ,కరాటేచాలా అవసరం

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్.ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే చాలా అవసరమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్ గారు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద గల ప్రతిభ వొకేషనల్ జూనియర్ కళాశాల, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత కుంగ్ ఫూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ, కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎస్ ఐ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ , ఫేస్బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విధ్యార్థులు విధ్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి ఛేయాలని సూచించారు. ఇలాంటి విద్యార్థుల ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి ,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, , లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ , రాజేష్, జ్యోతి, రజిత, నవ్య , జ్యోతి, భాగ్యలక్ష్మి , రాణి , విధ్యార్థినీ విధ్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## శివంపేట మండల కేంద్రంలో

## తల్లిపాల వారోత్సవాలు.

ప్రతి అంగన్వాడి కేంద్రంలో అవగాహన , కార్యక్రమాలు శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 31:మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఆగస్టు 1వ నుండి 7వ తేది వరకు పరిధిలోని అన్ని అంగన్వాడి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినున్నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం ఆదేశాల మేరకు గురువార సూపర్ సూపర్వైజర్ సంతోషి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1- 7 వరకు వారం రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించి గర్భిణులు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన మూడు రోజులపాటు వచ్చే ముర్రుపాలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని కచ్చితంగా ముర్రుపాలను బిడ్డకు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులు

## తరలిరావాలి.. గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆగస్టు 2 శనివారం సాయంత్రం 3 గంటలకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరుగుతుందని విలేకర్ల సమావేశంలో మాట్లాడిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కానీ జిల్లాలను ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేసి తమ ఐక్యతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ్ కారక మోహన్ రెడ్డి కందుల అశోక్ పటేల్ అమ్ముల మల్లయ్య మేరా శంకరయ్య పెండం చేరాలు జంగం కొమరయ్య మాటూరి రాజు బండారి చంద్రయ్య మాటూరి అంజయ్య తొట్ల కొమురయ్య కర్రే లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరిక పల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.రాజ్యాంగ నేతను ఎన్నడూ మరవలేము. ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి. శివంపేట. శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జులై 31:



బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం అందరం కృషి చేయవలసిన అవసరం ఉన్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చెప్పారు. మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘమా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చేసిన అనంతరం మండల తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ. అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని ఆయన అడుగుజాడల్లో కూడా నడిచి ఆయన నియమాలను కూడా పాటించవలసిన అవసరం ఉన్నదని ఆమె పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎన్నటికీ కూడా గుర్తుండిపోతుందని గుర్తుండి పోతుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి అన్న విషయాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఎంతో గొప్ప విషయమని ఆమె గుర్తు చేశారు. రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు అంబేద్కర్ ఆశయ మేరకే ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మ రెడ్డి చెప్పారు. దేశానికి దిశా నిర్దేశన చేసిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని మనము నడుచుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్. జిల్లా జడ్పీ మాజీ కోషన్స్ సభ్యులు ఎండి మన్సూర్. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దండు గల కిషన్ వారు మాట్లాడుతూ ఒక మంచి రచయిత భారతదేశానికి మార్గాన్ని చూపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయ కోసం అందరం కృషిచేసి ఆయన మార్గాన్ని అనుసరించవలసిన అవసరం ఉన్నదని వారు సూచించారు. భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన పకారమే రిజర్వేషన్లు రాజ్యాంగం అమలు జరుగుతుందని వారు గుర్తు చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి. మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు డి కిషన్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్,జిల్లా అధ్యక్షులు ఎం సుధాకర్,ప్రభుదాస్,బాలరాజు, మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఎన్ కృష్ణ. బి ఆర్ ఎస్ కృష్ణారావు సి వీరేష్,ఎం మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ గౌడ్ తాటి పవన్ గుప్తా, అక్కముల మైసయ్య యాదవ్, ఎస్ ప్రభాకర్ రెడ్డి మైపాల్ రెడ్డి వాకిటి బిక్షపతి రెడ్డి కుంట లక్ష్మణ్ మైపాల్ రెడ్డి,తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు డి కిషన్, రాష్ట్ర మైనార్టీ అంబేద్కర్ సంఘం విభాగ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్,ప్రభుదాస్ జిల్లా అధ్యక్షులు ఎం సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారావు, పత్రిక ప్రతినిధులను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ, కృష్ణారావు లు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్ గౌడ్, కృష్ణారావు, సెలవేరి వీరేశం శ్రీ లక్ష్మయ్య, అక్క మూల మైసయ్య యాదవ్, పవన్ గుప్తా,మాజీ సర్పంచులు బాబురావు లక్ష్మయ్య,సంఘాల నాయకులు అశోక్ షాదుల్లా, కానుకుంట బాబు,సంజీవులు, నీరుడి బాలరాజు,పోతరాజు బాలేష్,ఆయా గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుందాం తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాటం చేద్దాం

లి:బిఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణకు జలగండంగా మారేలా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడం తీవ్రంగా ఖండించదగిన విషయమని బిఆర్ ఎస్ విద్యార్థి నాయకులు హెచ్చరించారు.చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో మాతృశ్రీ డిగ్రీ, అరవింద జూనియర్ కాలేజ్, నలంద డిగ్రీ కాలేజ్, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో విద్యార్థులందరికీ "తెలంగాణ నీటి హక్కుల" పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ"బనకచర్ల ప్రాజెక్టుతో ద్వారా గోదావరిలోని తెలంగాణ వాటాను దోచుకోవడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పని చేస్తోంది. ఇది సాక్షాత్తూ తెలంగాణ రైతన్నల ఆహారం లాక్కోవడమే," అని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా మారిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల గోదావరిలో తెలంగాణ హక్కులు ఖూని అవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు నోరుమెదపకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు.పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కి 200 టీఎంసీల నీళ్లను రాయలసీమకు తరలించే ప్రయత్నాన్ని ఖండించాలి. బనకచర్లను అడ్డుకోవడం ప్రతి తెలంగాణ విద్యార్థి, ప్రతి యువతికి కర్తవ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి నాయకులు అడేపు సురేష్ కుమార్ బి ఆర్ ఎస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, కోశాధికారి ఎండీ ఫారన్, కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు మలిగే బాలకృష్ణ, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి,గంగాదేవి శివ, ఉదరి రాకేష్ చింటు, సురేష్, గట్టు సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందున్న కమిటీ సభ్యులు



కొత్తగా సీసీ కెమెరాలను ప్రారంభించిన దాన గళ్ళయాదగిరి మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 57000 రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు దాన గళ్ళ యాదగిరి ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. రాత్రి సమయంలో పోలీస్ మొబైల్ వ్యాన్ రౌండింగ్ కి వచ్చేలా సి ఐతో మాట్లాడతానని జిల్లాలో ఎక్కడ చూసిన ఇక్కడా బోడుప్పల్ డబుల్ బెడ్రూం ఇళ్లు అభివృధి చెందినంతగా ఎక్కడ లేదని కమిటీ సభ్యుల పని తీరును అభినందించారు.త్వరలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మేడంతో మాట్లాడి బిల్డింగులకు మెట్లదారిన రైలింగ్, షెడులు చేయిస్తానని హామీ ఇచ్చారు..... డబల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ గత సంవత్సరం క్రింద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నిలబడడానికి కూడా వీలు లేకుండా చెత్తాచెదారం తో నిండి ఉండే మరియు డ్రైనేజీ, కరెంటు,వాటర్,పరిశుభ్రత ఇవేమీ లేకుండే మా పేదరికం చూసి కార్పొరేటర్ చొరవ తీసుకొని ఈ మౌలిక సదుపాయాలు అన్ని ఒక సంవత్సరంలోపే మాకు కల్పించడం జరిగింది... మాకు దానగళ్ళ అనిత యాదగిరి లభించడం మా అదృష్టంగా భావిస్తూనము అన్నారు.... డబుల్ బెడ్ రూమ్ గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ అసోసియేషన్ కమిటీ సభ్యులందరూ ఐక్యమైత్యంగా ఉండి దాన గళ్ళ అనిత యాదగిరిచొరవ వలన ఒక సంవత్సరంలోపే మౌలిక సదుపాయాలు అన్ని ఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ అధ్యక్షులు గోపు రాములు కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ డబల్ బెడ్ రూమ్ కాలనీ అధ్యక్షులు చిప్పరి శ్రీధర్ ,ప్రధాన కార్యదర్శి అమరేందర్, గౌరవ అధ్యక్షులు అన్నందాసు బిక్షపతి, ముఖ్య సలదారులు రాజగోపాల్,సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శంకర్, బ్లాక్ ఇన్చార్జ్ లు వెంకటేష్, సంతోష్ కుమార్, సాయి కుమార్, ధనరాజ్, అజీజ్ బాయ్, కాలనీ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, డబుల్ బెడ్ రూమ్ మహిళాలు రేణుక,మంగమ్మ,ఉప్పలమ్మ, పూర్ణిమల,, మాలతి,సౌజన్య,రమణమ్మ, గంగమ్మ,శ్రీలత,మమత,కోకిల రాణి,దేవమ్మ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 01 ఆగస్టు 2025

# విద్యుత్ శాఖ పగిడి పుల్లయ్య వెంకటమ్మ కు పదవీ విరమణ శుభాకాంక్షలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక: జులై: 31



విద్యుత్ శాఖ పగిడి పుల్లయ్య వెంకటమ్మ పదవీ విరమణ31-07-2025 రోజున పదవీ విరమణ చెందుతున్నసీనియర్ విద్యుత్ బిసి నాయకులు పగిడి పుల్లయ్య వెంకటమ్మ లైన్ మెన్ వారిని విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున విద్యుత్ బిసి సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన పదవీ విరమణ ఫంక్షన్ మిర్యాలగూడ డివిజన్ ఆఫీసులో జరిపించడం జరిగినది పదవి విరమణ కు ముఖ్య అతిథులుగా ఎం శ్రీనివాస చారి,ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు,టౌన్ టు ఏఈ రవీందర్ రెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్,నల్గొండ జిల్లా అధ్యక్షులు వై వి గిరి మాట్లాడుతూ పదవి విరమణ ఫంక్షన్ కు 1104 యూనియన్, 327 యూనియన్, టి ఆర్ వి కె ఎస్ యూనియన్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, మైనార్టీ, ఓసి అసోసియేషన్, అధికారులు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు పుల్లయ్య లైన్మెన్ వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఈ సంస్థలో ఒక భాగమైమీ జ్ఞానాన్ని మీ అనుభవాన్ని తోటి వారితో కలిసి పంచుకున్నందుకు మన సంస్థకు మీ ఎనలేని కృషికి మీ సేవకి ధన్యవాదాలు తెలియజేస్తూ వృత్తిలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలు పొందిన మీరు పదవి విరమణ చెందుతున్న సందర్భంగా మన విద్యుత్తు బీసీ అసోసియేషన్ తరపున పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని ఇచ్చారు మీ మార్గదర్శకత్వంలో మీ అనుభవ మరియు పని పట్ల మీకున్న అంకితభావం మాకెంతో విలువైనవి మీ చిరునవ్వు మీ మృదువైన స్వభావము ఎప్పటికీ గుర్తుండిపోతాయిమీ అనుభవము మీ జ్ఞానము మాకు ఎప్పుడూ ఉపయోగపడతాయి మీ పదవి విరమణ జీవితం సంతోషంగా ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాము మీరు ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తిగా ఉంటూ మీ పదవి విరమణ జీవితం భార్యాపిల్లలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా బీసీ సంఘం ద్వారా కోరుకుంటున్నాము మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉంటూ మీ కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలకాలం విలసిల్లాలని ఆ భగవంతుడు చల్లని చూపులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మరొక్కసారి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్, కొండల్, పగిడి పుల్లయ్య వారి కూతుర్లు కుమారుడు అల్లుళ్ళు వినయ, అనుష, నవీన్, మురళి, హరి, షఫీ, తోట వెంకటేశ్వర్లు, కొండల్ నాయక్, రిజ్వాన్, సైదులు, కృష్ణారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ కూరగాయల మార్కెట్ బోనాలకు సబితా ఆహ్వానం

ఆషాఢ మాస బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్న నిర్వాహకులుమాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానంశంషాబాద్/ప్రజా గొంతుకశంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ బోనాలు నేడు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మార్కెట్ నిర్వాహకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ పి. కార్తీక్ రెడ్డిలకు ఆహ్వానం అందజేశారు. సబితా ఇంద్రారెడ్డి శ్రీనగర్ కాలనీలోని నివాసంకు వెళ్లిన మార్కెట్ కమిటీ నూతన నిర్వాహకులు,బోనాల పండుగ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కూరగాయల మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడు పల్లెమోని మహేందర్ మాట్లాడుతూ మా మార్కెట్ మొండాలన్నీ కోరిన మేరకు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా రావాలని కోరాం. మా బోనాలు ప్రతీ ఏడాది ఘనంగా జరుగుతాయి" అన్నారు. ఆహ్వానంలో పాల్గొన్న వారు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, చలివేంద్రి వెంకట్ రెడ్డి, గుంటి చరణ్, చిన్నగండు రాజేందర్ తదితరులు.



# కృష్ణవేణి పాఠశాలలో కౌన్సిల్ఎన్నికల కార్యక్రమం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 31నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం హాలియాస్థానిక కృష్ణవేణి పాఠశాలలో కౌన్సిల్ ఎన్నికల కార్యక్రమంనిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులుతమ ఓటు హక్కును వినియోగించుకున్నారుఅభ్యర్థులకు ఓటు వేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలోపాఠశాల చైర్మెన్ నిమ్మల లక్ష్మారెడ్డి పాఠశాల స్థాయి నుంచి విద్యార్థినీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాజకీయాలు, ఎన్నికల నిర్వహణపైఅవగాహన కలిగి ఉండాలనిసూచించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయనీ ఉపాద్యాయులు. పాల్గొన్నారు.





# వసంత విహార్ ఫేజ్-1లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా ఉత్సాహం

తొలి ఆహ్వాన పత్రికను సూర్ణగంటి అర్జున్ కుటుంబానికి అందజేసిన కాలనీ సభ్యులుపూజా కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి బడంగ్‌పేట్, జూలై 31(ప్రజా గొంతుక)



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వసంత విహార్ ఫేజ్-1 కాలనీలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయము మరియు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం సిద్ధంగా ఉంది. ఈ సందర్భంలో తొలి ఆహ్వాన పత్రికను మాజీ కార్పొరేటర్, బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ కుటుంబానికి కాలనీ సభ్యులు అందజేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, టి.మనీ, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, సాయిరాం, రోహిత్, కొండల్ రెడ్డి, వెంకట్, శ్రీశైలం, చారి, తిరుమలయ్య, రామ్ రెడ్డి, శేఖర్, సూర్యప్రకాశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష మేళా ద్వారా రైతులకు అవగాహన




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని నరసాపురం రైతు వేదిక భవన్లో గురువారం ఆకాంక్ష మేళ కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలోని పలు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులకు ఇన్సూరెన్స్, సేంద్రీయ ఎరువుల వాడకం, పంటల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పామాయిల్ పండించే రైతులు పామాయిల్ చెట్ల మధ్యలో మునగ తోటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏడి బండారు సుధాకర్ రావు, మండల వ్యవసాయశాఖ అధికారి నవీన్, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి...



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జూలై: 31నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో,బీసీ భవనంలో కరాటే , జూడో సబ్ జూనియర్ పోటీలు ,మాస్టర్ శ్రీధర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగాయి,ఈ పోటీలలో నెగ్గిన అభ్యర్థులు ఆగస్టు 5, 6 ,7 న వరంగల్ లో జరుగు సబ్ జూనియర్ జూడో పోటీలలో పాల్గొంటారు,ఈ కార్యక్రమంలో ఎస్కే పర్వేజ్ జుడో జిల్లా సెక్రెటరీ,పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మారం శ్రీనివాస్ బీసీ జేఏసీ కన్వీనర్, దాస రాజు జయరాజు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ బీసీ జేఏసీ కో కన్వీనర్,లాయర్ ఉమాశేఖర్,పేరెంట్స్ పాల్గొన్నారు

# హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న చెరువుల ఉనికి కాపాడాలని కోరుతూహైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ద భవన్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది .అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూఉప్పల్ పరిధిలోని కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు,పటేల్ కుంట, అలాగే రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత పనులగురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యోగాసభ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా యోగాసన ఎంపిక పోటీలు


నల్లగొండ జిల్లా ప్రతినిధిబీ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 31తెలంగాణ యోగాసభ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 6వ నల్గొండ జిల్లా యోగసన ఎంపిక పోటీలు పట్టణం లో హార్టఫుల్నెస్ మెడిటేషన్ సెంటర్ ఫణి విహార్ లో జరిగాయి. ఇందులో జిల్లా నుండి 120 పైగా యోగసన క్రీడాకారులు పాల్గొన్నారు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మరియు మాస్టర్ విభాగం లో జరిగాయి, సీనియర్ లెవెల్ క్రీడాకారులు ఆగష్టు నెలలో 7 మరియు 8 న ఆదిలాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారు, సబ్ జూనియర్, మరియు సీనియర్ ప్లేయర్స్ సెప్టెంబర్ లో నిర్మల్ లో జరుగుతాయని రాష్ట్ర ప్రెసిడెంట్ కోట సింహాంద్రీ, జనరల్ సెక్రెటరీ రాయనబోయిన శ్రీను తెలిపారుసబ్ జూనియర్ విభాగం లో మెడల్స్ పొందిన ప్లేయర్స్ టీ. సాయి .లిపి, వి వరలక్ష్మి, కే చిద్విలాస్య,సబ్ జూనియర్ విభాగం లో టీ ఆమన్,శ్రీహాస్ రావు,కే అభిరామ్.పి సృజన్ .జూనియర్ విభాగం లో కే సిరి ,చంద్రిక. సీనియర్ విభాగం లో సమీరా .పి పావని. శిరీష .సీనియర్ బాయ్స్ విభాగం లో కే సోమా శేఖర్ మాస్టర్ విభాగం లో చైతలి,ఇందిరా, శిరీష ,మాస్టర్ మెన్ కే వెంకట రామ రావు ఈ కార్యక్రమంలో బోనం నాగిరెడ్డి , మంగ దంపతులు, సీనియర్ యోగ మాస్టర్ నామిరెడ్డి సుష్మ ,పీడీ మహేశ్వరీ,సునీత, శ్రీనివాసులు పాల్గొని విజేతలకి మెడల్స్,సర్టిఫికెట్స్ అందచేశారు.



# బదిలీపై వెళ్తున్న లతామంగేశ్వరికి ఘనంగా వీడ్కోలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం లో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పనిచేస్తున్న మెండి లతామంగేశ్వరి 2017 వ సంవత్సరంలో ఓదెల ఏపిఎం గా బాధ్యతలు చేపట్టి గురువారం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఏపీఎంగా బదిలీపై వెళ్లడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండలంలోని గ్రామ సమైక్యల అధ్యక్షులు గ్రామ సంఘం అసిస్టెంట్లు మరియు సిబ్బంది అందరూ ఏపియం ని శాలువాలతో సన్మానించి వీడ్కోలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, రాము, సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ రాజకుమారి, స్త్రీనిధి మేనేజర్ ప్రభాకర్ ,పవన్, భవాని, రమేష్, రాము మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఆలేటి స్వప్న రెడ్డి , పి.అనూష, జెఅనూష మరియు విఓ అధ్యక్షురాల్లు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినంద నియం.

## జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 30)






సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న కొల్చారం ఎసై. మహ్మద్ గౌస్ గారిని జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు.మొదటగా మహ్మద్ గౌస్ ని జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు.మహ్మద్ గౌస్ 2014లో ఎసై గా ప్రమోషన్ పొందడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతులు నిర్వహించడం జరిగింది.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవాలాంధించి ప్రజల మన్ననలను పొందరు.గురు వారం రోజు ఎసై గా పదవి విరమణ పొందడం జరుగుతుంది.శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది.ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై మహ్మద్ గౌస్ ని చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ మరియు మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మరియు తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు ఏ ఆర్ డియస్పి రంగా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పథం.. పథం కలుపుదాం సైన్యమై కదం తొక్కుదాం!

ప్రజల వద్దకు కాంగ్రెస్ %పరిగి ఛలో పాదయాత్రలో ఉత్సాహంసంక్షేమాన్ని ఇంటింటికి చేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ నేతల పాదయాత్రశంషాబాద్, జూలై 31 (ప్రజా గొంతుక):కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా ఛలో పరిగి కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.పథం.. పథం కలుపుదాం సైన్యమై కదం తొక్కుదాం అనే నినాదాలతోకాంగ్రెస్ నేతలు ప్రజల మధ్య పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,శంషాబాద్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలోఅప్ప జంక్షన్ దగ్గర గణ స్వాగతం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలెపల్లి నరేందర్,బండ్లగూడ మేహర్ ప్రేమ గౌడ్, నర్సింగ్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు పాపిరెడ్డి,ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, కాలేదు నాగేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ హరికృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, తాజుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ దుర్గేష్,లింగం యాదవ్, గణేష్ నాయక్, మహిళా నాయకులు, ఎంపీటీసీ అశోక్, రమాదేవి, రవీందర్ నాయక్,డైరెక్టర్లు ప్రేమ్, మల్లేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, లక్ష్మణ్, విష్ణు, రఘు, బిర్లా కృష్ణ, గజ్జల కృష్ణ, యాదగిరి, నిరటి నరసింహ, మిట్టు గౌస్, విగ్నేష్, చందు యాదవ్, సంజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల వద్దకు కాంగ్రెస్ చేరుకుని, రాష్ట్రంలో సంక్షేమ పథకాల జెండాను ఎగరవేయడమే మా లక్ష్యం అని నేతలు నినాదాలు చేశారు.




# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతంపేట విద్యార్థులకు టై మరియు బెల్టు షూలు ఇప్పించిన

కంచుకట్ల సంపత్ ను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు..(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని నావంతు కృషిగా ప్రభుత్వ పాఠశాలకు ఏవిధంగా సహాయం చేయగలను విషయాలను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు తెలపడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జయప్రద మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ గారి దృష్టికి తేవడం జరిగింది. మా పాఠశాలలో విద్యార్థులకు టై ,బెల్టు మరియు షూ లకు సపోర్ట్ చేయమని అడిగినారు. అడిగిన వెంటనే స్పందించిన కంచుకట్ల సంపత్ ఈరోజు పాఠశాలకు వెళ్లి 30000 వేల రూపాయలను నగదు ప్రధానోపాధ్యాయుల చేతికి అందజేశారు. విద్యార్థులు గ్రామస్తులు ఉపాధ్యాయులు కంచుకట్ల సంపత్ ను అనేక విధి విధాలుగా కొనియాడారు. మీరు అందించిన ఈ సహాయం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జయప్రద ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామం జగన్నాథం విద్యార్థులు గ్రామస్తులు అంతంపేట గ్రామశాఖ అధ్యక్షులు ఐలయ్య, మాజీ సర్పంచ్ శేఖర్ ,చందా వెంకటేశం ,మోతిలాల్ ,చెరుకు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ డివిజన్ కు భారీగా నిధులను మంజూరుకు చొరవ చూపిన. నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలో బస్తి బాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పలు కాలనీలను సందర్శించి ఆ కాలనీలో ఉండే సమస్యలను ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమాల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించి మందమాల పరమేశ్వర్ రెడ్డి కాలనీలకు ఉన్న సమస్యలను నిధులు మంజూరు చేయించడం జరిగినది .కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్తీ బాటకార్యక్రమంలో భాగంగా నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్ షిప్, సూర్య నగర్ కాలనీ లోనిబీటీ రోడ్ల మరమ్మతుల పనుల కోసం 65 లక్షలు విడుదల చేయించడం చేయడం జరిగినది.బస్తీ బాట”లో వెలువడిన సమస్యలకోసం నిరంతరం కృషి చేస్తానని నెమలి అనిల్ కుమార్ హామీ ఇవ్వడం జరిగినది .అనంతరంనెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వర్యులు గౌ!!శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో జనప్రియ టౌన్ షిప్ వాసులు, కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు.కార్యక్రమంలో జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు %గా+%.సుదర్శన్,%బ%శ్రీకాంత్ రెడ్డి,%ఖ%.రాజేష్,బెల్లం శ్రీనివాస్,%ఖ%.సాయి కిరణ్ గౌడ్,%ఎ%.శ్రీనివాస్,బాల్ రాజ్ గౌడ్,జోష్,మహేష్ నాయక్,ప్రభాకర్ రెడ్డి,ఫసియుద్దీన్,మని,పర్వతా లు,మల్లు,%ఖ%.సురేష్ గౌడ్,%వీ%.జయంత్ గౌడ్,వంగవీటి ప్రిన్సు,గడ్డం వినీష్ యాదవ్,పాషా,వెంకట్,రాకేష్,నజ్మా,సోనీ,ఇష్రాత్ బాను,లక్ష్మి పాల్గొన్నారు.



# జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్, ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 31 జులై 2025.ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాల హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆగష్టు 7న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గుండు బాబ్జీ, చెన్నారావుపేట మండల నాయకులు మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు







# డే జాయ్ వారి ప్రొడక్ట్స్ అద్భుతం

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 31 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం డే జాయ్ వారి ప్రొడక్ట్స్ చాలా అద్భుతం అని ప్రొడక్ట్స్ లో మనం వాడే టూత్ బ్రష్ ల నుండి మరియు సబ్బులు,వంట నూనె,నొప్పులకు, హెయిర్ షాంపూలు,వరిపైరులకు,మరియు ప్రతి ఒక్క ప్రొడక్ట్స్ మరియు,ఆడవాళ్ళకి సంబంధించిన ప్రతి ఒక ఐటమ్ చాలా అద్భుతంగా ఉన్నాయి?హెల్త్ కేర్, బ్యూటీ కేర్, హెూమ్ కేర్, పర్సనల్ కేర్, అగ్రికల్చర్, ప్రొడక్ట్స్ కోసం సంప్రదించగలరు రూబీ డైరెక్టర్ చిట్టి మల్ల నరేష్ సెల్:96185 25985?



# కొండగట్టు ఆంజనేయస్వామి శ్రావణ సప్తాహాలు ఉత్సవాలు ముగింపు

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం కొండగట్టు-ముత్యంపేట శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం శ్రావణ సప్తాహాల ఉత్సవాల సందర్భంగా చివరి రోజు ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశ స్థాపనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆలయ అర్చకులు, వేద పారాయణదారులు, కార్యనిర్వహణాధికారి టి.శ్రీకాంతా రావు, ఆలయ పర్యవేక్షలు డి.సునిల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి. హరిహరనాథ్, దేవాలయ ఇన్స్పెక్టర్ బి.ఉమామహేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (జులై 31)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో గురువారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పేర్ల రమేష్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 01 ఆగస్టు 2025

# రోడ్డుప్రమాదంలోవ్యక్తిమృతి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కె. రేగుబల్లి గ్రామానికి చెందిన కొర్సా రామకృష్ణ అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. బుధవారం సాయంత్రం 7:00 సమయంలో వ్యవసాయ పనులు ముగించుకొని కె. రేగుబల్లిలోని తన ఇంటికి వెళుతుండగా భద్రాచలం నుంచి వస్తున్న మారుతి సుజుకి కారు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ.. ఎదురుగా బైక్ పై వస్తున్న కొర్స రామకృష్ణను బలంగా ఢీకొంది. దీంతో తీవ్ర గాయాల పాలైన కొర్స. రామకృష్ణను వైద్య సేవల నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. ఈ సంఘటనపై కొర్సా. రామకృష్ణ కుమారుడు శ్రీరామ్ ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకత్వం ఆగ్రహంఅరెస్టయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ షాద్ నగర్, జూలై 31 (ప్రజా గొంతుక)



రాష్ట్రవ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి నేతలపై పోలీసులు చేపట్టిన అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు ముడవత్ రాంబల్ నాయక్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇప్పటికే పట్టాలు ఇచ్చిన అటవీ భూములు మరియు అసైన్డ్ భూములకు బ్యాంకుల ద్వారా క్రాప్ లోన్లు మంజూరు చేయాలని సమితి డిమాండ్ చేస్తోంది. ఈ అంశాలపై గాంధీ భవన్ వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి ముందే రాష్ట్రవ్యాప్తంగా తమ నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని మింగేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.“ప్రశ్నించే గొంతులను నొక్కిపెట్టడం ప్రజా పాలన కాదు%ొ% ఇది రాక్షస పాలనలా అనిపిస్తోంది” అని రాంబల్ నాయక్ మండిపడ్డారు.లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్లు:1?? లంబాడి జాతికి మంత్రి పదవి ఇవ్వాలి2?? గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, గురుకులాల్లో నాణ్యమైన భోజనాలు కల్పించాలి3?? రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలిరాష్ట్రవ్యాప్తంగా తమ వేలాది మంది కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని, వారిని బేషరతుగా విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని సమితి హెచ్చరించింది.



# ఉద్యోగులకు పదవివిరమణ సహజం

ప్రజా గొంతుక న్యూస్,(జులై 31)సూర్యాపేట: ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టిజీ ఎస్ ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ సైదులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో గురువారం ఆర్టీసీ కండక్టర్ గా ఏపూరు దామోదర్, శ్రామిక్ గా విధులు నిర్వర్తించి గురువారం పదవి విరమణ పొందిన తాడూరి వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 33 సంవత్సరాలుగా నిబద్ధతతో, ఎంతో క్రమశిక్షణతో, కండక్టర్ గా ఏపూరు దామోదర్, శ్రామికుగా తాడూరి వెంకటేశ్వర్లు సుదీర్ఘకాలం విధులను నిర్వర్తించడం అభినందనీయమని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా వారిని ఆర్టీసీ సిబ్బంది, బంధుమిత్రులు, స్నేహితులు, శాలువా,బొకేతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సూపరింటెండెంట్ లు రమశ్రీ, ధనమ్మ, రమేష్, ఏకాంబరం, శేషగాని సుధాకర్ గౌడ్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి, ఆర్టీసీ యూనియన్ నాయకులు సుంకరి శ్రీనివాస్, ఎన్ సీ సైదులు, సాగర్, ఏపూరు నవ్య, తదితరులు పాల్గొన్నారు



# జనహిత పాదయాత్రలో పాల్గొన్న పాండురంగారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గంలో నుండి పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనడం జరిగింది

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వికారాబాద్ జిల్లా పరగి నియోజకవర్గంలో ప్రారంభించిన జనహిత పాదయాత్ర లో మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సభావట్ గణేష్ నాయక్,కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, వుండల బాబూరావు, ఎగ్గిడి కృష్ణ మహేందర్ తదితరాలు పాల్గొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి



# జయ జయ శ్రీ సుదర్శన

చక్రరాజం నమో నమామి ప్రజా గొంతుక న్యూస్, (జులై 31)సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సుదర్శన జయంతిని పురస్కరించుకొని సుదర్శన భగవానునికి పంచామృత తిరుమంజన స్నపనం ఆలయ ప్రధాన అర్చకులు నల్లంచక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తదనంతరం స్వామివారికి అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అత్యంత మహిమాన్వితమైన శ్రీ సుదర్శన శతక మరియు మాలా మంత్రముల చేత శ్రీ సుదర్శన యాగమును ఘనంగా నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు ఈ సందర్భంగా వేణుగోపాలాచార్యులు శ్రీ సుదర్శన వైభవాన్ని భక్తులకు తెలియజేశారు విష్ణుమూర్తికి కలిగిన పంచ ఆయుధములలో శ్రీ సుదర్శన చక్రము అత్యంత మహిమాన్వితమైనదని వారు తెలిపారు సుదర్శన భగవానుని ఆరాధించడం ద్వారా సకల శత్రునాశనము మరియు ఆరోగ్యము ఐశ్వర్యములు కలుగుతాయని తెలిపారు ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సుదర్శన భగవానునికి జయ జయ ధ్వానాలు పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాదము అందజేశారు. నేడు లక్ష కుంకుమార్చనశ్రావణమాసమును పురస్కరించుకొని రెండవ శుక్రవారం అయిన నేడు ఉదయం 10 గంటలకు లక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు.




# యూరియా కొరతను నివారించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో యూరియా కొరతను నివారించి, తాలిపేరు నుంచి వచ్చే సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల రైతు సంఘం నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. గురువారం మండల పరిధిలోని నరసాపురం రైతు వేదిక భవన్ లో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ ఆకాంక్షం మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలోని రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని కోరారు. అదేవిధంగా ఏడి బండారు సుధాకర్ రావు కు వినతి పత్రం ఇస్తూ రైతాంగానికి ఎరువులు కొరత లేకుండా చూడాలని, నానో ఎరువులు వాడటం కోసం అగ్రికల్చర్ వారి ఆధ్వర్యంలో ఒక మోడల్ ఫార్మ్ ఏర్పాటు చేసి రైతాంగానికి నమ్మకం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దుమ్ముగూడెం మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొల్లి సత్యనారాయణ కొడాలి లోకేష్ బాబు, సున్నం నరసింహ చారి, బిల్లా ముత్యాలు, యాస శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ మండల కేంద్రంలో చిన్నారులకు భవిత సెంటర్ .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన భవిత సెంటర్ చిన్నారులకు అండగా నిలుస్తుంది. ఇక్కడ ఆటల పాటలతో పిల్లల సృజనాత్మకతను పెంపొందిస్తూ నిర్వాహకులు వారి బాగోగులు చూసుకుంటున్నారు. మర్రిగూడ మండల ఎంఈఓ శ్రీనివాస్ ప్రతిరోజు బయట సెంటర్ల పనితీరును పరిశీలిస్తున్నారు. ఉదయం వచ్చిన పిల్లలను సాయంత్రం క్షేమంగా ఇంటికి చేరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును విమర్శిస్తే సహించేది లేదని, ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం భద్రాచలం లో నిర్వహించిన సమావేశంలో ఖబర్దార్ హుస్సేన్ నాయక్, స్వరాజ్ నాయక్ అంటూ హెచ్చరిస్తూ ఆ సంఘం నినాదాలు చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర, జిల్లా గౌరవ అధ్యక్షులు రేసు ఆదినారాయణ, భద్రాచలం డివిజన్ నాయకులు రేసు తిరుపతి రావు, కారం గోపాల్, కోరం మురళి కోరం బుర్రయ్య, గోవిందు, పొడియం సురేష్, వీరయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పల్లా కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేత.

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) జులై:31: సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన 52 ఇండ్ల ప్రెసిడెంట్ కాపీలను గురువారం రోజు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా లబ్ధిదారులు మరియు పార్టీ శ్రేణులు కృతజ్ఞతగా పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పకుండా ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు, నాయకులు యువకులు అందరూ ఐక్యమత్యం తో కలిసి మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు కెసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల గురించి మరొకసారి గుర్తుచేస్తూ ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 12 వార్డుల లబ్ధిదారులతో పాటు పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నరసయ్య, జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మునిసిపల్ ఫ్లో లీడర్ మంగోల్ చంటి, ఏఎంసీ పూర్వ వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ యూత్ ఇంచార్జ్ శివ గారి అంజయ్య పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, వార్డ్ ఇంచార్జ్ ఎండి ఇక్బాల్, యాట యాదగిరి, కొండయ్య,సిద్ధిరాములు,క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు బి రెడ్డి ఇన్నారెడ్డి, నరసయ్య,భాగ్యయ్య,పరిపూర్ణం,మానస గౌడ్,రాజు,కిషోర్,వెంకటేష్,రాజేందర్,ఐలయ్య,నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటోలో మర్చిపోయిన ఫోను తిరిగి యువకునికి ఇచ్చి గొప్ప మనసు చాటుకున్న అమరేందర్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి చిలకానగర్ నుండి బోడుప్పల్ వరకు ఆటో ప్రయాణం చేస్తూ బోడుప్పల్ మారుతి నగర్ కాలనీ కి చెందిన ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి తన గమ్యస్థానం రాగానే దిగి వెళ్ళడం జరిగినది. అనంతరం ఆటోలో గమనించగా సదర్ వ్యక్తి ఫోన్ మర్చిపోయినట్లు గమనించిఅమరేందర్ తన ఆటోలో మరిచిపోయిన విద్యార్థికిఫోన్ చేసి తన నివాసం ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ నందు ఆ అబ్బాయికి పిలిపించి ఆటో డ్రైవర్ తుక్కోజి అమరేందర్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గౌరవాధ్యక్షులు బిక్షపతి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు, ఉపాధ్యక్షులు నానాజీ ఆధ్వర్యంలో తిరిగి ఆ విద్యార్థికి ఫోనును ఇవ్వడం జరిగినది. అమరేందర్ గొప్ప మనసుకు కాలనీవాసులందరూ మెచ్చుకుంటూ వారికి అభినందనలు తెలియజేయడం జరిగినది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శ్రీ సంతోషిమాత దేవాలయం లో అమ్మవారలకు వడిబియ్యం

ప్రజా గొంతుక న్యూస్,( జులై 31)సూర్యాపేట: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం లో శ్రీ వాసవి సేవా సమితి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం దేవాలయంలో వేంచేసి ఉన్న మూలవిరాట్ శ్రీ మానస దేవి అమ్మవారికి, లలితా మాత లకు మహిళలు పెద్ద ఎత్తున ఒడి బియ్యం పోసి పసుపు కుంకుమలతో సంతోషంతో ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను కీర్తి స్తూ పాటలు పాడారు. శ్రీ వాసవి సేవా సమితి మహిళ సంఘం నాయకులు వీరవెల్లి ఉమ మాట్లాడుతూ ప్రతినెల ఒక రోజు సూర్యాపేటలో వేంచేసి ఉన్న పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా శ్రీ సంతోషి మాత దేవాలయంలో మొదట గా మహిళలందరూ కలిసి ఒడి బియ్యం పోసినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి భక్తులు గుండా సుధారాణి, కక్కిరేణి పద్మ, బెలిదే అశోకలక్ష్మీ, బ్రహ్మదేవర సరస్వతి, మీలా శ్రీదేవి, బచ్చు పద్మావతి, గుండా సువర్ణ, వరగాని శారద, కుక్కడపు ధనలక్ష్మి, నంద్యాల స్వాతి, గన్నవరపు గీత, పబ్బతి పద్మావతి శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు జోరుగా మొదలైన శంకుస్థాపన కార్యక్రమాలుమాటూరు..తొర్లపాడు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ మహిళకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాలు జరిగినవి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మధుర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వెంటనే శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తి చేసుకొని నిర్మాణ పనులను వేగంగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తగనుగుణంగా భట్టి విక్రమార్క అధికారులతో మాట్లాడి బిల్లులు కూడా వెనువెంటనే పడేవిధంగా మాట్లాడతారని నిర్మాణంలో ఏమరపాటు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్నాట రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీడైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇక్కిటీల కృష్ణారావు కోలా శంకర్రావు పుట్టా పుల్లారావు కోలా కృష్ణమూర్తి తొండల గోపవరం శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి షేక్ అన్న సాహెబ్ వీర్ల వెంకయ్య వేల్పుల ప్రవీణ్ వేల్పుల సత్యం కాశీబోయిన శేషు కుమార్ కాశి బోయిన రామకృష్ణ మామిళ్ళ నరేష్ పగడాల సురేష్ మేడేపల్లి శివకృష్ణ చేబ్రోలు అనిల్ రాయబారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమతంగా ఉండాలి

చంద్రు తండా లో పర్యటించిన డిఎం అండ్ హెచ్ఓ కళావతి భాయ్ తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దాని ద్వారా డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలని అరికట్టవచ్చుని ఖమ్మం డి. హెచ్.ఓ కళావతి అన్నారు. మండలంలో .డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో డిఎం హెచ్.ఓ. మండల పరిధిలోని చంద్రు తండా గ్రామాన్ని గురువారం సందర్శించారు. అనంతరం.గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు.ఈ సందర్భంగా సుబ్లేడ్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర నుంచి ప్రజలకు అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు%ఔ% జ్వరంతో బాధపడుతున్న వారందరికీ రక్త నమూనాలు సేకరించాలని అలాగే గ్రామంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకుల క్లోరినేషన్, వాటర్ లీకేజీలను సమీక్షించాలని,వర్షాకాలంలో ప్రజలు కాచి,వడకట్టి చల్లార్చిన నీటినే సేవించాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గ , డాక్టర్ బి.వసుంధర , ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ , వెంకటరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావుకు శంషాబాద్‌లో స్వాగతం

ఆగస్టు 2న మొయినాబాద్‌లో జరిగే 17వ మహాసభ విజయవంతం చేయాలని పిలుపురంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం హోటల్‌లో నిర్వహణ శంషాబాద్, జూలై 31(ప్రజా గొంతుక) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం శంషాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కొత్తగూడెం కూనంనేని సాంబశివరావుకు మండల కార్యదర్శి నర్రగిరి గిరి బోకే అందించి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ, ఆగస్టు 2న మొయినాబాద్‌లో జరుగనున్న రంగారెడ్డి జిల్లా సిపిఐ 17వ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు శంషాబాద్ మండలం సహా వివిధ మండలాల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.మహాసభ ఏర్పాట్లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కార్యవర్గం ప్రకటించింది.

## పోలీస్ స్టేషన్ లో అన్ని విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి...





అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్త్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి డీసీపీ కార్యాలయం లో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి లోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మరియు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది తో సమావేశం నిమిత్తం గురువారం పెద్దపల్లి డీసీపీ కార్యాలయం చేరుకున్న అబిలాష్ బిస్త్, ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మర్యాదపూర్వకంగా మొక్కను అందచేసి స్వాగతం పలకగా అనంతరం ఏ ఆర్ సాయిదా దళ సిబ్బంది గౌరవ వందనం అందించడం జరిగింది. అనంతరం మేడమ్ డీసీపీ/ఏసీపీ/ఎస్ ఎచ్ ఓ మరియు మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీ లు , పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి, పని చేయు ప్రదేశం లో సమస్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మహిళా సిబ్బంది, మెన్ తో సమానం గా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీ లతో పాటు బయట డ్యూటీ లు చేయడానికి ధైర్యం గా సిద్ధం గా ఉన్నాడాలన్నారు. పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## గ్రంథాలయం శాఖ అచ్చంపేట లైబ్రేరియన్ మంగళగిరి శంకర్ జీ పదవీ విరమణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేటలో ఉన్న శాఖా గ్రంథాలయం అధికారి మంగళగిరి శంకర్ జీ ఈ రోజు పదవీ విరమణ చేశారు. ఈ సంధర్భంగా గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పదవీవిరమణ మహోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ గంగాపురం రాజేందర్ పాల్గొని శంకర్ జీని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రూపాయల నెల జీతంతో ప్రారంభమైన గ్రంథాలయ అధికారి శంకర్ జీ జీవిత ఉద్యోగ ప్రస్థానం నేడు మూడు గ్రంథాలయాలకు ఇన్చార్జి అధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందటం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ నలభై సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ఎలాంటి అరమరికలు లేకుండా పని చేశారని అన్నారు. పుస్తకాలతో సహవాసం చేస్తే జ్ఞానవంతులు అవుతారని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. క్రమశిక్షణతో తన విధులను నిర్వహించిన గ్రంథాలయ అధికారి శంకర్ జీ దంపతులను అభినందించిన మున్సిపల్ ఛైర్మెన్ గార్లపాటి శ్రీనివాసులు , కమీషనర్ డి.మురళి , జిల్లా గ్రంథాలయ సెక్రటరీ ఎస్.శ్యామ్ సుందర్ , ఓబీసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు మండికారి బాలాజీ ,జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయ అధికారి వాడకట్టు విద్యాసాగర్ ,రిటైర్డ్ హెల్త్ అధికారి కన్నోజు అశోక్ ప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగోట%శీ% , రామస్వామి , పోల శ్రీనివాసులు , మల్లయ్య , కొండూరు శేఖర్ , ఆరె కటిక సంఘం తాలూకా అధ్యక్షుడు లింగకారి బాలాజీ , లక్ష్మణ్ జీ ,మంగళగిరి ఉన్నాజీ , జా%శీ%గీర్ , అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతబాయి , దుర్గాభవాని మహిళా సంఘం అధ్యక్షులు మండికారి లక్ష్మీబాయి , పద్మశాలి సంఘం నాయకులు శకుంతల , హేమలత , కృష్ణవేణి , సంగీతాబాయి , బాలమణి మరియు గ్రంథాలయ అధికారులు మిత్రులు బీజేపీ నాయకులు బట్టి జగదీష్ గౌడ్ , చందూలాల్ , శివచంద్రలు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.



## పదవీ విరమణ సందర్భంగా

డి పి ఆర్ ఓ ను సన్మానించిన జర్నలిస్టులు ప్రజా గొంతుక న్యూస్,(జులై 31)సూర్యాపేట ప్రతినిధి: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎడ్లపల్లి రమేష్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం శాలువాతో సన్మానించిన జర్నలిస్టులు విజయ్, రాగిరి మల్లేష్, ఉయ్యాల నరసయ్య గౌడ్, పెనుగొండ మల్లికార్జున్, దోసపాటి అజయ్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో గురువారం నాడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దేవాలయ కమిటీ అధ్యక్షులు జన్నమొని రామకృష్ణ తెలియజేశారు. అదేవిదంగా గంగమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. అమ్మవారి పూజా కార్యక్రమాలు కలశం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది బొమ్మ మైసయ్య అందాలు దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఒక విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి సింగిల్ బిండ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ పెద్దలు బుచ్చిరెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గికటి నిరంజన్ గౌడ్ సురుగు శ్రీనివాస్ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ పన్నాల రాజు రెడ్డి రాసాల జంగయ్య జంగం శ్రీనివాసరెడ్డి వరకాల దానయ్య మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పెద్ద గట్టు రామచంద్రం మాజీ అధ్యక్షులు గట్టు సుధాకర్ గట్టు మల్లేష్ పెద్ద వెంకటేశం జి లింగస్వామి టి బాల్ రాజ్ డి జంగారెడ్డి ఎస్ శ్రీనివాస్ రెడ్డి కొత్త పర్వతాలు డి జనార్ధన్ రెడ్డి పాక రాము లక్ష్మన్ కొండ విజయ్ ఎం లింగస్వామి ఏ నర్సింహా వీరేష్ ప్రశాంత్ వెంకటేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఆగస్టు 08 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టడ్ చేసిన ఆగస్టు 8 సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆగస్టు 10 న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 01 ఆగస్టు 2025

# ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోషియేషన్ సమావేశం!

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

దేశ రాజధాని న్యూఢిల్లీలో పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ హామీ ఇచ్చారు. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఐజేయూ సభ్యుల సమావేశం మంగళవారం న్యూఢిల్లీ ఏపీ, తెలంగాణా భవన్ సముదాయం లోని గురజాడ సమావేశ మందిరంలో టీవీ 5 ప్రతినిధి టి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తాము ఎదుర్కుంటున్న సమస్యలను వివరిస్తూ, వాటిని పరిష్కారం చేయాలని రెండు తెలుగు రాష్ట్రాల మీడియా అకాడమీల చైర్మన్ లను ఆయన కోరారు. టీ.యు.డబ్ల్యు.జే. అధ్యక్షుడు కే.విరాహత్ అలీ, ఏపీ యూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు సమావేశంలో మాట్లాడుతూ డిల్లీ లోని తెలుగు జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వాల దవష్టికి తీసుకు వెళ్తామని, డిల్లీ జర్నలిస్టులకు అండగా ఉంటామని వారిద్దరూ హామీ ఇచ్చారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ గతంలో ఢిల్లీ తెలుగు జర్నలిస్టుల సంక్షేమానికి జరిగిన కఎషిని, ఐజేయూ సాగించిన ప్రయత్నాలను వివరించారు. అనంతరం డిల్లీ తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ. జే.యూ. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం. ఎ. మాజిద్, జాతీయ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి డి.సోమసుందర్, టి.యు.డబ్ల్యూ.జే. ప్రధాన కార్యదర్శి కే.రామ్ నారాయణ్ పాల్గొన్నారు. ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు సమావేశంలో పాల్గొన్నారు.నూతన కార్యవర్గం: ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ నూతనఅధ్యక్షుడిగా టి. శ్రీనివాసరావు( టివి 5 బ్యూరో చీఫ్ )ను ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పీ.గోపిక్రిష్ణ (10టివి బ్యూరో చీఫ్) ప్రధాన కార్యదర్శిగా టి.సూర్య ప్రకాష్ (ఆంధ్రజ్యోతి చీఫ్ రిపోర్టర్)లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీమతి పీ. కళా శ్రీనివాస్ ( ప్రైమ్ 9 బ్యూరో చీఫ్ ) ఎండీ.మదార్ (వి6 బ్యూరో చీఫ్), కోశాధికారిగా ఎం.వి. శివరావు ( బిగ్ న్యూస్ బ్యూరో చీఫ్ ), సంయుక్త కార్యదర్శులుగా ఎం.సత్య (ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్), విద్యాసాగర్ (ఆంధ్రజ్యోతి కరస్పాండెంట్), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




# పంచాయతీ కార్యదర్శి బదిలీలకు వ్యతిరేకంగా గ్రామస్తుల ఆందోళన

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం మండలం డబ్ల్యూ ఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీలో గత రెండేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి చెన్ను రోహిణి తమ పనిని నిస్వార్థంగా, సమానత్వంతో కొనసాగిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, గ్రామ పాలనలో పారదర్శకతను తీసుకువచ్చారు.అయితే, కేవలం కొంతమంది వ్యక్తుల వ్యక్తిగత కక్షలు, స్వప్రయోజనాల వల్ల స్థానిక ప్రజా ప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా ఆమెను డిప్యుటేషన్ ద్వారా వేరే గ్రామపంచాయతీకి బదిలీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి బదిలీను వ్యతిరేకిస్తూ గ్రామస్తులు ఆందోళన చేపట్టి, ఈ బదిలీను నిలుపుదల చేయాలని గురువారం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు . అదేవిధంగా గురువారం దుమ్ముగూడెం మండల పర్యటనలో ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు కూడా పంచాయతీ కార్యదర్శి బదిలీను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు. ఒక్కొక్కరిపై ఆధారపడి తీసుకునే నిర్ణయాలు కాకుండా, గ్రామంలో పరిస్థితులను పరిశీలించి, ప్రజల అభిప్రాయాల మేరకు చురుగ్గా స్పందించాలని ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.ఇలాంటి అన్యాయ నిర్ణయాలు స్థానిక పాలనపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉన్నందున, గౌరవనీయులైన అధికారుల దృష్టికి ఈ విషయం తేవాలని, కార్యదర్శి రోహిణి గారి బదిలీని వెంటనే రద్దు చేయాలని గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాలవ పూర్ణయ్య, సిద్ధి ప్రవీణ్, మొతుకురి పున్నారావు, తోటమల్ల సంగీతరావు, రాయపూడి సుధారాణి, రాయపూడి పుష్పరాజు,జెట్టి. రాజశేఖర్ ,జెట్టి వెంకట్రావు, సకినాల ప్రేమ్, జక్కా రాజు, మొతుకురి రఘు, బుయ్యని వంశీ, జెట్టి కల్యాణ్, వన్నల మదన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆపద అంటే నేనున్నాను

## అంటున్నా పోతుల రాములు యాదవ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో అనేక నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలిచిన సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాముల యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన అంబాల చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి, ఆర్థిక సాయం గా రూపాయలు 5000 అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటికి వచ్చి పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.గ్రామ ప్రజలు బుడిగేరామచంద్రం. కోక్కుల కొండ లింగయ్య. దత్రపు లాజర్ దొమ్మాట బిక్షపతి ,బ.సిద్ధిరాములు,ఆరె మల్లేశం ,గుండెని సిద్ధులు, వస్పరి,నర్సింలు కర్కే కోటయ్య, దత్రపు దేవయ్య, గురజాకుంట చంద్రయ్య ,రేణిగుంట సత్యనారాయణ తీగల సత్తయ్య, కిష్టయ్య మామిడి ఐలయ్య, మరియు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి పాట శాలను సందర్శించిన ..ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి 31//మండల కేంద్రం కౌడిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ను గురువారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సందర్శించారు.పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థుల విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలలో సమస్యల గురించి అడిగారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమైన



సౌకర్యాలు కల్పించాలని,అదేవిధంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని వార్డన్ల కు సూచించారు.విద్యార్థులకు అరటి పండ్లు పంచి పెట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువు కోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని,అలాంటప్పుడు ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని , ఉద్యోగాలు వస్తాయని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామగౌడ్, దుర్గా రెడ్డి,మాజీ జడ్పీ కోప్షణ్ సభ్యులు మన్సూర్,ఏళ్ళమయ్యా,కిషోర్,ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 31 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ,రాబోయే వర్షాకాలాని దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌలికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సునీత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కదలిన కాంగ్రెస్ దళం..



శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 31 (ప్రజాగొంతుక) : టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ మీనాక్షి నటరాజన్ ,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర శ్రమదానంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం కార్యక్రమంలో పాల్గొనేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు, సభ్యులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి హృదయాలను గెలుచుకోని కాంగ్రెస్ పార్టీ సంకల్పించిందని,ప్రజల సమస్యలు వినడం,వాటి పరిష్కారానికి కృషి చేయడం,సామాజిక న్యాయం సాధించడం ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యం అని,ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం ద్వారా వారి విశ్వాసాన్ని పొందడం,అభివృద్ధి పథకాలను వారికి అందుబాటులోకి తేవడం కాంగ్రెస్ ప్రాధాన్య కర్తవ్యం అని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం,ఉపాధి రంగాల్లో ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణలో సీఎం సహాయనిధి,విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాసంస్థల్లో సదుపాయాలు,రైతుల కోసం మద్దతు ధరలు వంటి పథకాలు రూపుదిద్దుకున్నాయని..ప్రజల వద్దకు చేరడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజమైన ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తోందని,ప్రజలతో మమేకమై వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు,కాంగ్రెస్ ప్రతి ఇంటికీ చేరి ప్రజలతో కలిసి ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


# విద్యార్థులతో సీజనల్ లో వచ్చే వ్యాధుల వాటి జాగ్రత్తల అవగాహన...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రాథమిక విద్యను అభ్యసించుచున్న 10 మంది వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అందచేశారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము లో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అలీమ్ కో ట్రస్ట్ నందు వినికిడి పరీక్షలు నిర్వహించి , వినికిడి పరికరాలను అలీమ్ కో ట్రస్ట్ వారు పంపడం జరిగినది. తదనంతరం ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులకు మరియు సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రామ్ అధికారి డా. బి. కిరణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, సిబ్బంది మరియు స్వర్ణలత, ఫీల్డ్ రిలేషన్ ఆఫీసర్, జిల్లా సంక్షేమశాఖ అధికారులు పాల్లోన్నారు.

# బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంనవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సి లో ఉన్న వార్డులు, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.

# నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంతెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ని మరియు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన తదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భవంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.